# తలుపు గొళ్ళెం - గుర్రెపు కళ్ళెం



బి. మధుసూదన రావు

తలుపు గొళ్ళెం పెట్టి, వూడిన జుట్టు ముడి బిగించి గోడకు వేలాడుతున్న లక్ష్మి ఫోటోకి మరోసారి దండంపెట్టి, మూడుసార్లు చెంపలు వాయించుకున్నాడు ఇంద్రయ్య. గది ముందు వరండాలో పరుపుమీద కూర్చోబోతూ రోడ్డుమీదికి చూసి నిలువుగుడ్లు వేసి అలాగే నిలబడిపోయాడు.

సరుకు ఎత్తుకు రావటానికి పొద్దున్నగా వెళ్ళిన లారీ ఇంకా అయిపూ ఆజా లేదు. ధనలక్ష్మి దయ వల్ల బియ్యం, పప్పు దినుసులు సగై రాళ్ళతో చేసే తన హోల్‌సేల్ బిజినెస్ మూడు పూలు ఆరు కాయలుగా సాగుతుంది—అసలు ఆ లారీకోసం రోడ్డుమీదకు చూశాడు ఇంద్రయ్య.

అతని దుకాణం ముందునుంచే వెళ్ళే రోడ్డు వెంట నడిచి పట్నం కూలినాలి చేసుకొని బతుకు వెళ్ళమార్చే రెండు జంటలు అతని కళ్ళబడ్డాయి.

వర్ ఎవ్వెరి యాక్షన్ దేరీజ ఎ రియాక్షన్ సూత్రం ప్రకారం, అతని చూపుల తూటాల ఇంపాక్ట్‌కి అతని గుండె అదురుతుంది.

మూరెడు అంగుళాల పొడవున పిగిలిన రవికె—

చిన్నవాడు తను చూసినప్పటినుంచి మనసులో నాటుకుపోయి తన్ను వెంటాడుతూ పదే పదే గుర్తుకు వచ్చే ఇంగ్లీషు బూతు బొమ్మలు గుర్తుకు వచ్చి, అతని సౌందర్య దాహాన్ని రెచ్చగొట్టి, స్వీట్ హోమ్‌లో బాదుషా పొట్లన్ని చూసి నోరూరిన పసివాడిలా, పెదవులు తడుపుకోవటం, గుటకలు మింగటం ప్రారంభించాడు ఇంద్రయ్య.

"ఏ వూరేటి మంది?" బంగారప్పన్న మెరిసేలా పకిలించాడు.

నడిచే వాళ్ళు ఆగారు. "ఏదైనా పని దొరు కుద్దేమోనండియ్యా"

రోజు రోజుకు కూలి పెరుగుతుంది. కూలిన్ని పనిలో చేర్చుకున్న నమ్మకం లేకుండాపోతుంది. దుకాణం వెనుక కావలసినంత ఖాళీ జాగా ఉంది. అక్కడే పెంకుటేపుల షెడ్డు ఒకటి ఉంది. పనిలో చేరి ప్రశాంతానికి అందులో ఉంటుంటే నమ్మకం కుదిరాక జీతం ఏర్పాటుకు వాళ్ళని ఒప్పించాలని చూశాడు.

తను వేసే ప్రశ్నలకు సమాధానం ఇస్తున్న అతని వెనుక నిలబడి "కూలి ముందే మాట్లాడు" అని పనిగే ఆ రవికెను ఉద్దేశించి "ఎవతెరా

ఎది" అని అడిగాడు ఇంద్రయ్య.

"నా పెళ్ళామండయ్యా."

బింకంగా ఉన్న ఒళ్ళు—మత్తుగా చూసే కళ్ళు—"నీకెందుకురా అంత చక్కని పెళ్ళాం" అనకోయి ఆగాడు.

ఉన్న ఆస్తిపాస్తులన్నీ భుజాన ఉన్న కావిడి తొట్టిలో ఉన్నవాళ్ళు, నిలువ నీడలేని వాళ్ళు—వినగానే—ఏరోజు కారోజు కొలిచే కూలి గింజలతో కడుపు నిండుతుందని, ఉండటానికి జాగాకూడా దొరుకుతుందని ఆశపడ్డారు.

"ఏమని పిలుచుకుంటావురా దాన్ని?"

"రత్తి" అంది సిగడు చాటునుంచి ముందుకు వచ్చి.

"మరి ఆ జంట, ఆ పిల్లలు ఎవరే?"

"నా అన్న, వాడి కాపరమండయ్యా."

ఇంద్రయ్య బుర్ర—లేళ్ళ గుంపులో లేడిని పట్టే ఒడుపు తెలిసిన నక్కలా పరుగెత్తింది.

రెండు జంటలకు సరిపడ పని తన దగ్గర లేదని, రెండో జంటను సరోచోటుకు పొమ్మన్నాడు.

రెండు కుటుంబాలు విడిపోవని, ఒకచోటే పని పొవాలని పట్టుబట్టడంతో, ప్లేటు మార్చి,

నక్కను ష్ణ పల్లెలో తన తమ్ముడున్నాడని, రెండో జంటని అక్కడ పనిలో చేరుస్తానని నచ్చ చెప్పాడు ఇంద్రయ్య.

* * *

అన్న మాట ప్రకారం—రెండో కుటుంబానికి ఇంద్రయ్య తమ్ముడు చంద్రయ్య దగ్గర ఆశ్రయం దొరికింది.

తన దగ్గర పని పాటలు ప్రారంభించిన రత్తిని చూస్తుంటే ఇంద్రయ్య ఒళ్ళు పులిసిపోతుంది.

ఏ తల్లో ఇచ్చిన హుక్కులు తెగిన రవికె తొడిగి, ముడి బిగించి, నెత్తిన బరువు మోస్తూ నడిచే రత్తిని చూస్తుంటే—నిలబడలేకపోయే వాడు. పోనీ అలాఅని కూర్చోటానికి కుదరక మోకాళ్ళమీద చేతులాన్ని అలాగే వంగుండేవాడు.

ఒక్కోసారి ఇంత కాలం ఎంత వృథాగా గడిపానని కుమిలి పోయే వాడు. మరొకసారి నయసు పొంకంలో ఉన్న రత్తితో తన బంధం ఎప్పుడా ఎప్పుడా అని ఉవ్విళ్ళూరే వాడు. ఇంకొకసారి తన కౌగిట్లో నలిగే రత్తిని వూహించుకుని సంబర పడే వాడు.

ఏ ఆచ్ఛాదన లేని రత్తిని వెనక ఎప్పుడో సాలార్

జంగ్ మ్యూజియమ్‌లో చూసిన పాలరాతి బొమ్మలా వూహించుకునేటప్పుడు తన భార్య గుర్తుకు వస్తే, తన అక్కను అంతా దుకాణంలో మూల ఎక్కడో పడి ఉన్న వింతపండు బేళ్ళ మీద చూపించే వాడు.

అలా ఉండగా—

ఒకనాడు మధ్యాహ్నపు ఎండలో దుకాణం వరండాలో కూర్చున్న ఇంద్రయ్యకు చెట్టు మీంచి రాల్చిన బాదంకాయలు కొట్టి పప్పులు తింటున్నాడు రత్తి మొగుడు. ఆ వరండా పక్కగా ఉన్న బాదం చెట్టు బోదెకు ఆనుకుని కూర్చుంది రత్తి.

బాదంకాయలు ఏరుకుని పై తొక్కతో సహా రత్తి తింటుంటే కొట్టిన పప్పులు, అందునా రత్తి మొగుడు బాదుడికి తుక్కు తుక్కుగా నలిగినపప్పులు తినటం నామర్దా అనిపించింది ఇంద్రయ్యకు.

అందుకని కాయకు కాయ అందుకుని పంటికింద పెట్టి కొరకబోతే గూబ అదిరి అది చూసి రత్తి నవ్వుకున్న నవ్వేసరికి అప్పుడు గుర్తుకు వచ్చింది "తలపై పెంకును మెతక చేయురా. అప్పుడు తేలిగ్గా కొరుకుడు పడుతుంది" అన్నాడు ఇంద్రయ్య.

అలాగే కాయను బండమీద తేలికగా కొట్టి మెతక చేసి ఇచ్చిన కాయను పంటి కింద సుతారంగా

కొరికి, అది పూసి బోవలి కొరిడితింటూ "నీ పెళ్ళా డైనా ముందు పుచ్చుకున్నావటా?" అని అడిగాడు ఇంద్రయ్య.

చెప్పటానికి భయ పడ్డాడు అతను.

"ఈ రోజు నా పుట్టిన రోజు. యమ సంతోషంగా ఉంది. ఇదిగో ఈ పైకం తీసు కెళ్ళి ముందు కొట్టు. పోరా."

ఇంద్రయ్య ఇచ్చిన డబ్బులు పుచ్చుకుని పరిగెత్తుకున్నాడు అతను. రత్తి వైపు చూస్తూ విజయ గర్వంగా నవ్వాడు ఇంద్రయ్య. అలవోకగా నవ్వి నేల మీద గీతలు గీస్తూ తల వంచుకుంది రత్తి.

* * *

అనుకున్న ప్లాను ప్రకారం ముందుకి తన దగ్గర తరచుగా చేయి చాపే అవసరాన్ని రత్తి మొగుడికి కలిగించాడు ఇంద్రయ్య.

మొదటిసారి దారి చూపించటానికి డబ్బులు ఇచ్చిన ఇంద్రయ్య తరువాత అప్పలంగా డబ్బులిచ్చే వ్యవహారం కుదరదని చెప్పి బాకీగా లెక్క వేసుకోవటం, దాని కింద కూలి గింజల్ని తగ్గించడం ప్రారంభించాడు.

అతని మాటల మీద తనకు నమ్మకం లేదని ఇంద్రయ్య అనటం తాగుడుకు మొహం వాచి తిండి

అవసరాలకు కావలసిన వాటి కొరకని వెళ్ళినా నవ్వుతూ ఇచ్చే ఇంద్రయ్యని రత్తే నవ్వి అడిగి తీసుకోవలసి వచ్చేది.

అలా నవ్వి రత్తి అడిగేటప్పుడు తెగ పూరి మెలికలు తిరిగే వాడు ఇంద్రయ్య. అందుకోబోయే సమయంలో ఏదో సాకుతో తప్పించుకునే రత్తి



చేష్టలకు ఒక్కొక్కప్పుడు నీళ్ళు కారి పోయే వాడు.

అయితే బాదం పప్పు మీది బెరడు లాంటి రత్తి మొగుడు, సుందు ప్రభావంతో బలహీన పడుతూ రావటాన్ని, అనామకుడుగానే మిగిలిపోవటాన్ని గ్రహించాడు ఇంద్రయ్య.

అలాంటి పరిస్థితుల్లో

ఏదో పెళ్ళి పనుల కని పిల్లా జెల్లాతో ఇంటిదాన్ని పుట్టింటికి పంపి డబ్బు లిచ్చి రత్తి మొగుడ్ని 'తాగుపో'మ్మని పంపాడు ఇంద్రయ్య.

దుకాణం వరండాకు ఆనుకుని ఉన్న పక్క గదికి బయట మంచి తలుపు గొళ్ళెం పెట్టి, తాళం వేసి, తాళం చెవి బొడ్లో దోపుకుని అటు లోపలగా దుకాణం వెనక ఉన్న ఖాళీ జాగాని కలిపే ఆ గది ద్వారం తెరిచి అలాగే ఉంచి లోపలకు ప్రవేశించాడు.

తాను ప్రవేశించిన ద్వారం తెరిచే ఉంది కాని, దుకాణం నుంచి బయట పడి రోడ్డు మీదకు వెళ్ళే ద్వారం ఏది తెరిచి లేదు.

నూనె, పళ్ళు, షాంపూ వగైరా గదిలో సిద్ధం చేసి రత్తిని పిలిచాడు ఇంద్రయ్య.

"తలంటు పోసుకుని శానా ళ్ళయింది. కళ్ళు ఒకటే మంటలు" వాసన నూనె కొత్త సీసా పక్కనే ఉన్న కొడవలితో అప్పుడే మూత తీసి వచ్చిన రత్తి చేతికి అందించాడు.

సీసాలో నూనె చేతిలో వంపుకుని ఒక్కసారి గట్టిగా వాసన పీల్చి ముక్కాలి పీట మీద కూర్చున్న ఇంద్రయ్య తలకు అంటుతూంది రత్తి.

"ఎట్లా ఉన్నాడే వాడు? ... చక్కగా కాపురం చేస్తున్నాడా?" తల పైకెత్తి రత్తి ముఖంలోకి చూస్తూ అడిగాడు ఇంద్రయ్య.

"మీకు తెలియంది ఏముందయ్యా ... ఏదో

మీా నీడన అట్లాట్లా ఉన్నాం.''

సూనె, సబ్బు, షాంపూ — వాటి ఖరీదు, మేలిమితనం ఇంద్రయ్య వివరిస్తుంటే, వేటి కవి విడివిడిగా వాసన చూస్తూంది రత్తి.

''విన్నా చూస్తే జాలేస్తదే... ఇంత చక్కనిదానికి వాడేం మొగుడే?''

సూనె అంటిన తల మీాద దువ్వేస్తుంది రత్తి.

''నీ చక్కదనానికి లోటు జవ్వి వాడితే— సినిమాస్టారు అగుద్దంటే నీ మొగుడు?''

''. . . . .''

''తలకి సూనెపూలుగాని ... ఒంటికి పట్టించి ... నీవు కూడా పట్టించుకోవే...ఘుమఘుమలాడుద్ది.''

తొందటుటు ఆపి వెళ్ళబోయింది రత్తి. ఒక్క ఉదుటున వెళ్ళి తలుపు మూసి లోపల గొళ్ళెం పెట్టాడు ఇంద్రయ్య.

''సూనె పట్టించమంటే ... వెళ్తావేంటే అమ్మా?'' తలుపు అడ్డంగా నిలబడి రత్తి రవికె నుండి పట్టి గుంజాడు.

అటు నుండా ద్వారం వేపు పరుగెత్తి తలుపు లాగి చూసి — బయట గొళ్ళెం పెట్టినట్లు తెలుసుకుని — వెంటబడిన ఇంద్రయ్యకు చిక్కకుండానే గది చుట్టూ పరిగెట్టడం మొదలు పెట్టింది రత్తి.

ఎలాగైతేనేం— రత్తి చేయి అంఘించుకున్నాడే గాని — చుట్టూ చుట్టూ పరుగెత్తి అయాసం వచ్చి మూక్కాలిపీట కాళ్ళకు తూలి పడనే పడ్డాడు ఇంద్రయ్య. అయితే చేతిపట్టు మాత్రం వదలలేదు.

వెల్లకిలా కిందపడ్డ ఇంద్రయ్య నుండి పూడిన జుట్టు రత్తి కాలికింద పడింది. కాలు కదిపితే లేస్తాడేమోనని కదలలేదు రత్తి. చేయి వదిలితే పారి పోతుందని పట్టు జారనివ్వలేదు ఇంద్రయ్య.

కిందపడ్డ ఇంద్రయ్య కాలి తాపుకి సూనె సీసాలు నగైరా ఎగిరి అంతట పడ్డాయి. పక్కనే ఉన్న కొడవలి అందుకుంది రత్తి.

''నన్ను చంపుతావంటే?'' కళ్ళు గట్టిగా మూసుకున్నాడు ఇంద్రయ్య.

కొడవలితో జుట్టు కోసి — అక్కడి కాలు తీసి నేలమీాద బొంజాపిన ఇంద్రయ్య రెండో చేతిపిన వేసి — కొడవలి విసిరి — మహిషాసుర మర్దనిలా చేయి పైకెత్తి కోసిన శిఖని పట్టుకుంది రత్తి.

''నన్ను చూసిన కాడినుంచి నీ వాలకం చూస్తున్నే ఉండానయ్యా ... దొడ్డ మనసుతో గెలవాలి గావం డయ్యా—తలుపులన్నీ బిగిస్తే గదిలో పిల్లి కూడా పులవుద్ది ... అప్పను దూరంగ పంపి, మొగుడ్ని వాతగాని వాణ్ణి చేస్తే నీ కాళ్ళకాడ పడి ఉంటాను అనుకున్నావు కదూ?...''

చిన్నతనంలో ఒక సారి స్వారి చేయాలని కొత్తగా గుర్రమెక్కాడు ఇంద్రయ్య. ఎక్కి ఛల్ ఛల్ అని అదిలించేసరికి పరుగందుకుంది గుర్రం. సీటు కుదరక భయంవేసి అలా చేస్తే ఆగుతుందని జారిపడకుండా తనకి పట్టు చిక్కుతుందని, గుర్రపు కళ్ళెం లాగి పట్టుకున్నాడు. దాన్తో అది సరి కాస్త దౌడు అందుకుని అతన్ని కింద పడేసింది. అప్పటికీ తన చిన్ననాటి ఆ సంఘటన గుర్తుకు రాలేదు ఇంద్రయ్యకు.

ఇక—నగార్గాలన్నీ మూసేస్తూ ఇంద్రయ్య తనని బంధిస్తూ వస్తున్నాడని, పగ్గాలతో బిగించి తనను తన ఆధీనంలో ఉంచుకోవాలని చూస్తున్నాడని తెలుసుకుంది రత్తి.

మొగుడి చేత తాగుడు మరిగినట్లుగా నాటకం ఆడించి, తాగుడుకని ఇంద్రయ్య అడపా దడపా ఇచ్చే డబ్బులన్నీ అన్న దగ్గర దాచి, వాటితో ఒక దుకాణం లాంటి మార్గం ఏర్పాటు చేసుకోబోతోంది రత్తి.

తీరా ఈ విషయం రత్తి చెప్పగా తెలిసేటప్పటికి రత్తి చేతిలోనే ఉంది అతని జుట్టు.

రత్తి చెప్పింది విని— తెగిన శిఖతో బజారు ముఖం చూసేది ఎలాగా అని — ఏం చేయటానికీ తోచక— చేయి విడిపించుకుని వెళ్తున్న రత్తిని విస్మయంగా చూశాడు ఇంద్రయ్య. ✱



# పొచ్చెర జలపాతం

ఆంధ్రప్రదేశ్‌లో కూడా చక్కని జలపాతాలు, దట్టమైన అడవులు ఉన్నాయి. తెలంగాణాలోని ఆదిలాబాద్ జిల్లా వీటికి ఆటపట్టు. ఆదిలాబాద్‌కి బదిలీ అయిందనగానే ఇక్కడి ఉద్యోగస్థులు అండమాన్ దీవులకు వెళ్ళవలసినంత బాధపడతారు. ఈ జిల్లా అనేక రంగాలలో వెనకబడి ఉన్నా, ప్రకృతి సౌందర్యంలో మాత్రం ప్రత్యేకత సంతరించుకున్నది. ఇక్కడి అరణ్యాలు వన్య మృగాలతో నిండి ఉన్నవి. కుంటాల, పొచ్చెరా జలపాతాలు రెండూ ఈ జిల్లాలోని ప్రత్యేకతలు.

పొచ్చెరా జలపాతం చూడడానికి చాలా అందంగా ఉంటుంది. నిర్మల్‌కు పశ్చిమంగా 25 మైళ్ళలో ఈ జలపాతం ఉంది. పొచ్చెర గ్రామంతో ఈ జలపాతానికి ఆ పేరు వచ్చింది. బస్సు స్టేజీ నుండి ఒక మైలు కాలి నడకన వెళ్ళాలి.

సుమారు ఒక మైలు దూరం వెళ్ళాక ఒక లోయ ప్రవాహ ధ్వని విన బడుతుంది. ఉరకలు వేసే ఆ ప్రవాహాన్ని చూడగానే కించిత్తు గగుర్పాటు కలుగుతుంది. వెండి జలతారు వలె ఉన్న ఆ ప్రవాహం చూడ ముచ్చటగా ఉంటుంది. ఈ జలపాతం బోధ్‌కు పశ్చిమాన పుట్టింది. కొద్ది దూరం రాగానే భీకరమైన జలపాతంగా మారిపోతుంది. దీని ఎత్తు 30 మీాటర్లు. వర్షాకాలంలో ఇక్కడికి ఎవరూ రాలేరు. సెప్టెంబరు నుండి మే వరకు దీనిని దర్శించుటకు అనుకూలమైన కాలం. వేసవిలో ప్రవాహ ఉద్ధృతం తగ్గినప్పుడు కొందరు గట్టుపై నుండి నడుస్తారని అంటారు.

జలపాతం అడుగున పెద్ద కోనేరు కనిపిస్తుంది. దీనిలో ఈదటకు వీలుంది. ఈ కోనేటి వద్దకు వెడితే ప్రవాహం నీరు మంచు తుంపరలవలె ఎగురుతున్నట్లు చాలా అందమైన దృశ్యం చూడగలం.

ఈ ప్రవాహం కడెం ప్రాజెక్టులో కలిసిపోతుంది. ఈ ప్రవాహానికి ఒక వైపున ఆకర్షణీయమైన వసతి గృహం ఉంది. వన భోజనానికి వచ్చేవారికి ఇది చాలా ఉపయోగపడుతుంది. ఈ ప్రదేశం ఎక్కువ ప్రచారంలో లేదు కనక విహార యాత్రికులు రారు. ప్రభుత్వం తగు ప్రచారం చేసి బస్సు సౌకర్యం ఏర్పాటుచేస్తే ఎంతైనా ప్రసిద్ధి చెందుతుం దనడంలో సందేహం లేదు.

రచన, ఫోటో:

జి. లక్ష్మి